రిలీ బిస్కెట్లు, స్వీట్లు
తయారీకి ప్రసిద్ధి గల ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ
కలకత్తా-4.
ప్రొడ్యూసింగ్ కార్పొరేషన్ విజయవాడ
టెలి: 958 P.B. No. 350

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 261

స్త్రీల సౌందర్యాభిరుచులకు తగినది
కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నరుపేట విజయవాడ

శనివారం 26-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

ధనుష్కోటి-పాంబన్ మధ్య మరొక ప్రయాణికుల రైలుగల్లంతు

23-న ఉప్పెనలో ఐపులేకుండా కొట్టుకుపోయిందని రైల్వే అధికారుల ప్రకటన

ఘోరప్రమాదానికి గురిఅయిన బండిలో ఎంత మంది ప్రయాణికులు వున్నదీ తెలియలేదట

రామేశ్వరంవద్ద నౌకలద్వారా రక్షణ కార్యకలాపాలు

మద్రాసు, డిసెంబర్ 25 :

గత బుధవారంనాడు పాంబన్ - ధనుష్కోటిమధ్య ప్రయాణం చేస్తున్న ఒక ప్యాసింజర్ బండి ఉప్పెన ముప్పుకు గురై కొట్టుకుపోయిందని దక్షిణరైల్వే ప్రధాన కార్యాలయంవారు నేడు ప్రకటించారు. అయితే ఆ ప్రమాదం తాలూకు వివరాలు ఇంకా ఏమీ అందలేదు. కొట్టుకుపోయిన రైలులో ఎంతమంది ప్రయాణీకులు వున్నదీ ఇంకా తేలలేదు.

ఈ రైలు ప్రమాదానికి సంబంధించిన వార్తను గత రాత్రే రామేశ్వరం ద్వీపంలో ఒక రైలుస్టేషన్‌లో పనిచేస్తున్న స్టేషన్ మాస్టర్ అందజేసినట్లు మద్రాసు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ టి. ఏ. వర్గీస్‌కూడా నేడిక్కడని లేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

ఇందువల్ల ఉప్పెన ప్రమాదం దుష్ఫలితాలు లోగడ అనుకొన్నదానికంటె ఘోరం కావచ్చునన్నే అందోళనను వ్యక్తపరిచారు.

ధనుష్కోటి, రామేశ్వరం పరిసర ప్రాంతాలకు సంభవించిన ఉప్పెన ప్రమాదంలో మృతిహతుల సంఖ్య 500 దాటవచ్చునని ఆయన అన్నారు.

పంబన్ రైలువంతెన కొట్టుకుపోయిందుల్లో పడవలో ధనుష్కోటికి రామనాథపురం కలెక్టర్ నాయకత్వానికల సహాయక బృందం వీడు వెళ్లమన్నది.

మండపంలో చెలరేగిన తుపాను ఒడుగురి ప్రాణాలను బలిగొన్నది.

కామరాజ్, భక్తవత్సలం పయనం

అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి.కె. భక్తవత్సలం నేడిక్కడనుంచి విమానంలో జలప్రళయం జరిగిన ప్రాంతాలను సందర్శించడానికై వెళ్లారు. విమానంలోనుంచి వారు పరిస్థితి పరిశీలిస్తారు. ఆ భారత వైమానిక దళ విమానంమీంచి, నిరాధారులై వున్న 3000 మంది ప్రజలకు దాదాపు 6,000 ఆహారం ప్యాకెట్లు పడవేయనున్నారు. ఎక్సైజ్ శాఖ నవిపాడొకడు సహాయం బంగా వరదనీటికి ఆహుతై పోయినట్లు తెలియవచ్చింది.

ధనుష్కోటిలో ఒకనౌక సహాయ కార్యక్రమాలలో నిమగ్నమై వున్నది. 20 మందిని రక్షించినట్లు, 150 మందికి ఆహారం అందించినట్లు నౌకనుంచి నేటిమధ్యాహ్నం యిచ్చినట్లు వార్తఅందింది. ధనుష్కోటికి ఇంకొక సహాయకనౌక వెడుతున్నది.

పంబన్ - ధనుష్కోటి రైలుమార్గంలో చాలాచోట్ల మార్గం కొట్టుకుపోయిందని, మరికొన్నిచోట్ల గొంతుకలోతు నీరు ప్రవహిస్తున్నదని పంబన్‌లోని మెరైన్ సూపరింటెండెంట్ తెలియజేశారు.

గవర్నర్ సానుభూతి

ఉప్పెన ప్రమాద బాధితులకు మద్రాసు తాత్కాలిక గవర్నర్ శ్రీ పి. చంద్రారెడ్డి సానుభూతి సందేశం పంపారు. బాధితులకు ప్రభుత్వమువారు సర్వ సహాయము చెయ్యగలరని, ప్రజలుకూడా యథారీతి సహకరించగలరని తా నాశిస్తున్నట్లు తెలియజేశారు.

ఉప్పెన ప్రమాదంలో 200 మందికిపైగా మృతి చెందడం, 3000 మందికిపైగా నిరాధారులుకావడం, ఆస్తిపాస్తులు ధ్వంసం కావడం అత్యంత విషాదకరమన్నారు. ఒకరైలు కొట్టుకుపోయిం దనికూడా విన్నామంటూ బాధితులకు, వారి కుటుంబాలకు సానుభూతిసంతాపాలు తెల్పుతున్నామన్నారు.

200 శవాలు

కొలంబో, డిసెంబరు 25 : ధనుష్కోటి, పాంబన్‌లవద్ద సముద్రతీరాలకు దాదాపు 200 శవాలు కొట్టుకువచ్చినట్లు నౌకా, వైమానిక పర్యవేక్షణవల్ల తేలినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు.

ఈ భౌతికదేహాలు చాలావరకు జాఫ్నానుంచి చేపలుపట్టడానికి పోయిన పల్లెకారులవై యుంటాయని ఇక్కడ భావించబడుతున్నది. తుఫానుదెబ్బ తిన్న మరోవందమందికి ట్రింకామలీ ఆస్పత్రులలో చికిత్స జరుగుతున్నది. ట్రింకామలీ పోర్టులో ఎన్నో నౌకలు దెబ్బతిన్నాయి.

సింహళం ఉత్తరతీరప్రాంతాలను, తూర్పుతీరప్రాంతాలను, మొన్నబుధవారంనాడు ఘోరమైన తుపాను దెబ్బతీసింది. ఈ తుపాను మూలంగా 7.5 కోట్లరూపాయల ఆస్తినష్టమైనట్లు భావించబడుతున్నది.

ఆధికారవార్తలను బట్టి ఈ తుపాను తాకిడిలో 40 మందిదాకా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తున్నది. 400 మంది జాలర్లు కన్పించడంలేదు. వీరి ఆచూకీ విమాన్నా దొరుకుతుందేమో చూడవలసిందని సింహళం అధికారులు దక్షిణ భారతదేశంలోని కోస్తాజిల్లాల అధికారులకు అభ్యర్థనలను పంపారు.

పాంబన్-ధనుష్కోటి సమీపంలో సముద్రంలో అనేకశవాలను ఒక నౌక చూచినట్లు ఇన్పటిస్థానికపత్రిక ఒక వార్తను ప్రకటించింది.

కొలంబోనుంచి భారతదేశం ప్రయాణం పెట్టుకున్న జపంతో బయలుదేరి రైలుబండి కొంతదూరంవెళ్లి తిరిగి కొలంబో చేరుకుంది. అట్లాగే తాళైమన్నారునుంచి కొలంబోకు బయలుదేరినబండి, తిరిగి తాళైమన్నార్‌కు తిరిగివెళ్లింది.

తుఫాన్‌వల్ల సింహళంలో ట్రింకామలే, మన్నార్, పూనెరిన్ ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి. మన్నార్‌కు ఉప్పెన దెబ్బకూడా తగిలింది. అనేకమంది నిరాశ్రయులై పోయారు.

కామరాజ్ విమానం యంత్రాలకు ఇబ్బంది

బెంగుళూరునుంచి మరో విమానం

న్యూఢిల్లీ, డిశంబర్ 25 : రామేశ్వరం ప్రాంతంలో తుఫానుబీభత్సాన్ని విమానం ద్వారా పర్యవేక్షించటానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం బయల్దేరి వెళ్లారు. కాని కొంతదూరం వెళ్లినతర్వాత ఆ విమానం తాలూకు యంత్రాలకు ఇబ్బంది వాటిల్లింది. అందువల్ల ఆ విమానం సురక్షితంగా తిరువిదాపల్లికి తిరిగి వచ్చినట్లు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

విమానంలో ఒక ఇంజన్ మాత్రమే సరిగా పనిచేస్తున్నది. అట్లాగే ఆ విమానం తిరువిదాపల్లికి వచ్చింది. తిరిగా వారిని తిరువిదాపల్లినుంచి గమ్యస్థానానికి తీసుకువిపోవటానికి బెంగుళూరునుంచి భారత విమాన దళానికి చెందిన ఒక విమానం బయల్దేరి వెళ్లినట్లు మద్రాసువార్త తెల్పుతున్నది.

250 మంది నక్సలైట్లతో ప్రప్రథమంగా ఏర్పాటైన భారతీయ భూగర్భజల శాస్త్రజ్ఞుల సంఘానికి న్యూఢిల్లీలో ఈనెల 23 వ తేదీనకేంద్రజలరిగేషన్, విద్యుత్ శాఖలమంత్రి డా॥ కె. ఎల్. రావు ప్రారంభోత్సవం చేశారు.

సైగాన్‌లో పైలుడు

అమెరికనులకు గాయాలు

సైగాన్, డిసెంబర్ 24 : అమెరికన్ అధికారుల నివాసగృహం "బ్రింక్"వద్ద నేటి సాయంకాలం ఆరుగంటలకు ఒకబాంబు ప్రేలగా 52 మంది అమెరికనులు, ఒక ఆస్ట్రేలియను, 13 మంది వియత్నామీయులు గాయపడ్డారని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేశారు. అమెరికనులో ఒక్కరికి మాత్రమే బలమైనగాయాలు తగిలినవట.

ఈ ప్రమాదం జరిగిన వెంటనే 'రెక్స్' అనే మరొక నివాసగృహంవద్ద అమెరికన్ సాయుధ సైనికులు కావలా వుంచబడినారు.

క్రిస్టమస్ పండుగ జరుపుకొనవున్న సమయంలో ఈ వైపరీత్యం జరిగింది.

నాగరాష్ట్రానికి సిక్కిం, భూటాన్‌ల ప్రతిపత్తి?

జయప్రకాశ్ చేశారన్న సూచనపై పార్లమెంటు సభ్యుల ఆగ్రహోద్రేకాలు

న్యూఢిల్లీ, డిశంబర్ 24 :

నాగ వార్జన్యవాదులు, స్వతంత్ర నాగరాష్ట్రం కావాలని పట్టుపట్టే పక్షంలో తదుపరి చర్చలకు యిక సావకాశమే ఉండదని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

అయితే భారత రాజ్యాంగంక్రింద యూనియన్ అంతర్భాగంగా వారు పనిచేయ గోరుతున్నట్లయితే, ప్రభుత్వం, తన ప్రతిపాదిక భావాలకు వ్యతిరిక్తంకాని కొన్ని విన్నవిషయాలను గురించి పరిశీలించగల అవకాశం లేకపోలేదు అని నాగరాష్ట్ర విషయంలో ప్రభుత్వ విధానంపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సర్వప్రతినిధి సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి వికదంచేశారు. ఇంతకుముందు జరిగిన పార్టీ కార్యనిర్వాహక సమావేశంలో గూడా ఆయన యిదేసంగతి పేర్కొన్నారు.

నాగ రాష్ట్రానికి, సిక్కిం, భూటాన్‌లతో సమానమైన హోదాను యివ్వాలని శ్రీ జయప్రకాష్ నారాయన్ చేశారన్న సూచనను కార్యవర్గ సభ్యులు నిశితంగా విమర్శించారు.

ప్రధానమంత్రి మాట్లాడుతూ, శాంతి సంఘం సభ్యులలో ఒకరిని తాను కలుసుకొని ఉన్నానని, కాని యిలాంటి ప్రతిపాదనను దేనినీ శాంతిసంఘం చేసిఉండలేదని ఆయన తనకు హామీ యిచ్చారనీ తెలియజేశారు.

అయితే శాంతిసంఘంలోని 'ఒకసభ్యుడు' జారీచేసిన ప్రకటనలు తమను ప్రజలనుగూడా వేధిస్తున్నమాట నిజమేనని శ్రీ శాస్త్రి చెప్పినట్లు తెలుస్తున్నది. పత్రికల్లో సర్వలూ ప్రకటనలు ఎంతవరకు యదార్థమైనదీ మాత్రం తనకు తెలియదన్నారు.

నాగరాష్ట్రంలో శాంతిచర్చలను కొనసాగించే విషయమై మాట్లాడుతూ నాగరాష్ట్ర ప్రభుత్వం, లూ సర్చలు ఎంతకాలం కొనసాగాలని కోరుతుందో అంతకాలమూ కొనసాగించ బడతాయని ప్రధానమంత్రి చెప్పారు. తనమూలంగా లూ చర్చలు విఫలమైనాయని అనటం తనకు యిష్టంలేదని నాగరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పీలూఆవో తెలిపారని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఈ అంశంపై ఎవరేవిధమైన ప్రతిపాదనలు చేసినా వింటామనీ, అయితే వాటిని ఆమోదించటం వేరువిషయమని అన్నారు.

బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిశంబర్ 24 : ఉద్యోగుల ప్రావిడెంటు నిధి చట్టాన్ని సవరించేందుకు వీలుగా న్యాయ, సమాజభద్రతా శాఖల ఉపమంత్రి శ్రీ జగన్నాథ్‌రావు నేడు రాజ్యసభలో ఒకబిల్లును ప్రతిపాదించారు.

వివిధ రాష్ట్రాలలో శాఖలు, లేక విభాగాలు గల సంస్థలకు సంబంధించి మినహాయింపులు మొదలైన అవకాశాలను సమకూర్చే అధికారాన్ని ఈ సవరణబిల్లుతో తాను తీసుకోవాలని కేంద్రం సంకల్పిస్తున్నది.

చరిత్ర ఎరుగని ఉద్యోగులు

న్యూఢిల్లీ, డిసెంబరు 25 : భారత విదేశాంగశాఖలో ఉద్యోగం చేస్తున్న ఒక ఆఫీసరుకు జగద్గురు శంకరాచార్యు లెవరో తెలియదు. ఇటువంటి చరిత్ర తెలియని ఉద్యోగులు కొందరు ఈ విదేశాంగశాఖలో పని చేస్తున్నట్లు చెప్పడానికి ఇది ఒక ఉదాహరణం అని శ్రీ యు. ఎం. త్రివేదీ నిన్న యు. పి. ఎస్. సి. నివేదికలపై చర్చలో అన్నారు.

శ్రీ త్రివేదీ ఒకసారి ఆదిశంకరుని గూర్చి తెలియని ఉద్యోగితోను, మరి ఇంకో ఉద్యోగితోను మాట్లాడుతున్నారట. మాటల సందర్భంలో ఆదిశంకరుని సంగతి వచ్చిందట. అప్పుడు ఆ ఆఫీసరు "ఈ "బ్లాక్" ఎవరు ?" అన్నారట.

[ఇంగ్లీషులో 'బ్లాక్'అన్నమాటను న్యూనంగా మనిషి అని చెప్పడానికి వాడేమాట.]

విజయవాడ-వాల్తేరు రైలు మార్గం విద్యుదీకరణ

4-వ ప్రణాళికలో : బెజవాడలో 30 మెగావాట్ల థర్మల్ కేంద్రం స్థాపనకు శ్రీ ఏ. సి. సూచన

కొత్తగూడెం, డిశంబరు 25:

చతుర్థ పంచవర్ష ప్రణాళికా కాలంలో విజయవాడ-వాల్తేరు రైలుమార్గమును విద్యుదీకరణ మొనర్చే దృష్ట్యా, విజయవాడలో 30 మెగావాట్ల థర్మల్ స్టేషన్‌ను నెలకొల్పవలసిందిగా కేంద్రప్రభుత్వానికి తాము సూచించామని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

నిన్న ఇక్కడ సింగరేణి బొగ్గుగనుల మేనేజింగ్ డైరెక్టరుతో మాట్లాడుతూ, మద్రాసుదగ్గర ఎన్నూరులో నెలకొల్పబడుతున్న 30 మెగావాట్ల థర్మల్ కేంద్రమును విజయవాడలో నెలకొల్పవలసిందిగా తాము సూచించినట్లు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

ఆయన యింకా ఇలా చెప్పారు : "కొత్తగూడెం, రామగుండంలో థర్మల్ కేంద్రాలను త్వరగా నెలకొల్పాలని నా అభిలాష. అప్పుడా సింగరేణి బొగ్గును ఉపయోగించుకోవచ్చు. నన్నే ఏప్రిల్‌మాసములో నెల్లూరు థర్మల్ కేంద్రమునకు ప్రారంభోత్సవంజరుగుతుంది. మొదటి రెండు నెలలు నెల్లూరు థర్మల్‌కేంద్రము ఆయిల్‌ను వాడుతుంది, ఆ తరువాత బొగ్గును ఉపయోగించుకుంటుంది. ప్రతి ప్రణాళికలోనూ 500 మెగావాట్ల మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచాలన్నది రాష్ట్రప్రభుత్వ ఉద్దేశము."

ఆ తరువాత మంత్రి కిన్నరసాని ప్రాజెక్టు స్థలాన్ని చూచేందుకు వెళ్లారు.

సింగరేణి బొగ్గుగనుల నిర్వహణ

సిఫార్సుల పరిశీలన

న్యూఢిల్లీ, డిశంబరు 24: సింగరేణి బొగ్గుగనుల నిర్వహణనుగూర్చి ఆంధ్రప్రదేశ్ శాసన సభయాక్కి అంచనాల సంఘం యిటీవలచేసిన సిఫార్సులు రాష్ట్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని ఉక్కు, గనుల మంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో తెలియచేశారు.

మేనేజింగ్ డైరెక్టరు, జనరల్ మేనేజరు ఉద్యోగాలను విలీనం చేయాలనే టటువంటి సూచన అమలు చేయబడిందని ఆయన సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా తెల్పారు.

సింగరేణి బొగ్గుగనుల్లో పనిచేస్తున్న కార్మికులసంఖ్య 32,982. అందులో పాదరక్షలను యివ్వటానికి అర్హులైనవారు 19,329. వారిలో 1,900 మందికి సేఫ్టీ బూట్లు సరఫరా చేయబడినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

నవప్రపంచ నిర్మాణంలో కామన్‌వెల్త్ యువజనం పాత్ర

ఎలిజబెత్ రాణి క్రిస్టమస్ సందేశం

లండన్, డిసెంబర్ 25: కామన్‌వెల్త్ యువజనం విజ్ఞతను, వివేకాన్ని, కారుణ్యాన్ని సాహసాన్ని ప్రదర్శించి నవప్రపంచ నిర్మాణంలో చేయూత నివ్వాలని 20 స్వతంత్రదేశాలకు సభ్యత్వం కల కామన్వెల్తు అధినేత, బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ క్రిస్మస్ సందర్భంగా చేసిన రేడియో ప్రసంగంలో ఉద్బోధించారు.

ప్రపంచ భవిష్యత్తు యువనుజలపైనే ఆధారపడి వున్నదని, మానవజాతి శాంతి సౌభాగ్యాలతో పర్విల్లాలి అంటే యువజన కోటి తమ శక్తియుక్తులను నవప్రపంచ నిర్మాణానికి వినియోగించాలని ఎలిజబెత్‌రాణిఅన్నారు.

స్వేచ్ఛాభిమానం కామన్వెల్తు అంటేటా వున్నదని, అదే కామన్వెల్తు అపార సంపద అని 38 సంవత్సరాల వయసుకల రాణి వాణి అన్నది.

'ప్రజాస్వామ్యం' వలె స్వాతంత్ర్యం'అన్నదికూడా పాడిమీరే అయిన సురక్షణ ఉన్నదాడే స్వాతంత్ర్యం సార్థకమై సత్ఫలితాల నిస్తుందని ఎలిజబెత్ అన్నారు.

స్వయంక్రమ శిక్షణ, సమదర్శనం, సమావేశ స్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం, చర్యాస్వాతంత్ర్యం మొదలైనవాటి అవసరతను, వైశిష్ట్యాన్ని ఆమె పేర్కొన్నారు.

బ్రిటిష్‌రాణి రేడియో సందేశాన్ని టెలివిజన్‌లోకూడా ప్రసారం చేశారు. అయితే ఈ సారి కొన్ని కొత్త పద్ధతులు అనుసరించబడినవి. టెలివిజన్‌పై రాణి బొమ్మను అప్పుడప్పుడు ఉపసంహరించి ఆమె పాల్గొన్నకొన్ని సభల సమావేశాల ఉత్సవాల చలన చిత్రభాగాలను ప్రదర్శించారు. గత జులైలో బకింగ్‌హామ్ పేలెస్‌లో కామన్వెల్త్ ప్రధాన మంత్రులతో ఆమె విందారగించడం, తన జన్మదినోత్సవంనాడు జరిగిన రాయల్ వైమానికదళ విన్యాసాన్ని కుటుంబ సమేతంగా ఆమె చూడడం, 1963 లో ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు సిడ్నీలో భర్తతో పాటు బాలుర క్రీడాస్థలిని సందర్శించడం మొదలైన విశేషాలను టెలివిజన్‌లో చూపారు.

"ప్రపంచంలో ని ప్రజలపైనా ఒక విధమైన పరిపాలనా విధానాన్ని మేము బలవంతంగా ప్రవేశపెట్టము. మేమల్లా అనేది యిదే-మేమిూ చేస్తున్నాము. ఇది నూటికి నూరు పాళ్లు సరియైనదని మేము అనడం లేదు. అనేక శతాబ్దాల అనుభవసారమే ఈ ఉత్తమ విధానమనిమాత్రం మేము చెబుతాము" అని బ్రిటిష్ రాణి తన సందేశంలో పేర్కొన్నారు.

దారిద్ర్యం, అవిద్య, అనారోగ్యములు నిర్మూలనకు ముమ్మనట్టుకంటె నేడు అధికంగా కృషి జరుగవలసి వున్నదని, సిద్ధాంతశాస్త్రంలో ఏ సమస్యలను పరిష్కరించడానికి యీనవశక్తిని వినియోగించాలని ఆమె అన్నారు.

భగవానుని కృపవల్ల కామన్‌వెల్త్ ప్రజలు భుజం భుజంకలిసి కృషిచేసి సౌభాగ్యవంతులై నర్విల్లగలరనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

పథేట్‌లావో ఆరోపణ

హాంకాంగ్, డిశంబరు 25 : తాయ్‌లాండు, ఫిలిప్పైన్స్, కోమింటాంగ్ చైనాబలాలు లావోస్‌కు చేరుకున్నాయని, అతివాదులచేతుల్లోవున్న ప్రాంతాలపై దాడికి ఈ సైన్యాలు సన్నద్ధం చేయబడుతున్నాని పథేట్‌లావో రేడియో ప్రకటించినట్లు నవచైనా వార్తాసంస్థ తెల్పుతున్నది.

కాంగోలో శాంతి సాధనకు సమితి, ఆఫ్రికా సంస్థల కృషి

భద్రతామండలిలో మొరాకో ఐవరీకోస్టుల ప్రతిపాదన

సమితికార్యాలయం, డిశంబరు 25:

కాంగోలో యుద్ధవిరమణకు కలిసి కృషిచేయవలసిందిగా కార్యదర్శి థాంట్‌నీ, ఆఫ్రికా సమైక్యతా సంస్థనూ కోరాలని నిన్న భద్రతా మండలిలో మొరాకో, ఐవరీకోస్ట్ సమష్టిగా ప్రతిపాదించాయి.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో కలుగజేసుకోవద్దని అన్యదేశాన్నిటిని కోరాలని, సమైక్యతాసంస్థ సెప్టెంబరులో చేసిన తీర్మానానుసారం కాంగోనుంచి విరాయి సైనికులందరినీ వెంటనే ఉపసంహరించాలనికూడా ఆ దేశాలు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానంలో వుంది.

ఈ ప్రతిపాదనకుపూర్వం అమెరికా ప్రతినిధి అడలాయ్ స్టీవెన్‌సన్ మాట్లాడుతూ సమితి రోజాల సైనికులనుంచి జరుగుతున్న ఈ చర్చలో ఆఫ్రికన్ దేశాలవారు ముఖ్యంగా అమెరికాను వలసతత్వం చూపుతున్న సామ్రాజ్యవాద దేశంగా వర్ణిస్తూ, చేసిన విమర్శలనూ, వేసిన నిందలనూ గర్హించారు.

రష్యా ప్రతినిధి మోరజోవ్ అమెరికా కాంగోలో చేసింది దురాక్రమణేనని తిరిగి ఉద్ఘాటించి, శ్రీ స్టీవెన్‌సన్ కపటనాటకమాడుతున్నాడన్నారు.

మొరాకో, ఐవరీకోస్ట్‌ల ముసాయిదా తీర్మానంలో భాష చాలా మృదువుగా వున్నదనీ, అది అమెరికాకు అంగీకారయోగ్యంగా వుంటుందనీ పరిశీలకులు భావిస్తున్నారు.

లియొపాల్డ్‌విల్‌లో తిరుగుబాటు బెదురు

ఇది ఇట్లా వుండగా కాంగో రాజధాని లియొపాల్డ్‌విల్‌లో నేడు తిరుగుబాటు జరుగుతుందని బ్రాజావిల్ కాంగో రేడియో ప్రకటించింది. ఎటువంటి అశాంతినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా వున్నట్లు ప్రధాని పోంబే ప్రకటించారు. నగరం అంతటా సైనిక బందోబస్తు, అధికంచేసి, సేనను సమాయత్తపరచి వుంచారు.

బోనస్ బిల్లు

బడ్జెట్ సమావేశంలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 26: బోనసు కమిషన్ సిఫార్సుల ననుసరించిన బిల్లు పార్లమెంటు బడ్జెట్ సమావేశములో చర్చకు రావచ్చునని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య చెప్పారు.

మూడు వందలకుమించి కార్మికులు పనిచేసే సంస్థలలో చౌకధర దుకాణాల ఏర్పాటుకు సంబంధించిన బిల్లుకూడా ఫిబ్రవరి 15 మండి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశములో వస్తుందని కేంద్రమంత్రి తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య నేడు విమానములో ఇక్కడికి వచ్చినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో వారికి కార్మిక నాయకులు శ్రీ జి. సంజీవరెడ్డి, టి. జంజయ్య, యం. యం. హాషీం, జి. వెంకటస్వామి, శ్రీమతి సుమిత్రాదేవి తదితరులు స్వాగతము చెప్పారు.

కార్మికమంత్రి జనవరి 1 వరకు నగరములో వుంటారు. డిసెంబరు 31 న కార్మిక మహాసభలో మాట్లాడుతారు.

బోనసు కమిషన్ సిఫార్సులు ఈనెల 9, 10 తేదీలలో కార్మిక స్థాయిసంఘం ముందు వుంచబడినవి. వివరాలు పరిశీలించి కార్మికులు, యజమానులకు అంగీకారయోగ్యమైన ఏర్పాటును సూచించడానికిగాను ఒక ఉపసంఘాన్ని వారు ఏర్పాటు చేశారు.

నగరములోవున్న కాలములో శ్రీ సంజీవయ్యకు వైజ్ఞానిక, సాంఘిక కార్యక్రమాలు అనేకము వున్నాయి.

ఆంధ్రపత్రిక
విశ్వావసు ఉగాదిసంచిక
ఆంధ్రపత్రిక విశ్వావసు సంవత్సరాది సంచిక ఉగాదినాటికిరాగలదు. కాబట్టి సాధ్యమైనంతత్వరలో తమ రచనలను పంపవలసినదిగా రచయితలను, చిత్రములను పంపవలసినదిగా చిత్రకారులను కోరుచున్నాము.
—సంపాదకుడు.

విద్యావిషయాల్లో రాజకీయ వాదుల ప్రమేయం

దక్షిణభారత ముస్లిం విద్యాసంఘం వజ్రోత్సవ సభలో డా. మొదలియార్ ఖండన

మదరాసు, డిశెంబరు 24: ఈ ఉదయం యిక్కడ 'న్యూకాలేజివద్ద ప్రారంభమైన దక్షిణ భారతముస్లిం విద్యాసంఘపు వజ్రోత్సవాలలో ప్రముఖ విద్యావేత్తలు డా. ఏ. లక్ష్మణ స్వామి మొదలియార్, డా. సి. వి. రామస్వామి అయ్యర్ వృద్ధ రాజకీయ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ప్రసంగిస్తూ విద్యారంగంలో ప్రభుత్వ ప్రమేయాన్ని ముఖ్యంగా రాజకీయవాదుల జోక్యాన్ని తెగనాడారు.

ముస్లింల విద్యాభివృద్ధి నిమిత్తం, 1902 లో ఉత్సాహవంతులు, దూరదృష్టిపరులు అయిన పలువురు ముస్లిం ప్రముఖులతోపాటు అప్పటి మదరాసు హైకోర్టు న్యాయమూర్తి స్వర్గీయ హంగర్‌ఫిర్డ్ ట్యూడర్ బోడమ్ అంటే ముస్లిమేతరుల కృషితో వెలకొల్పబడిన దక్షిణ భారత ముస్లిం విద్యాసంఘం వజ్రోత్సవాలు, పీటర్స్‌రోడ్డులోని న్యూకాలేజీ ఆవరణలో ప్రత్యేకంగా వేయబడిన సువిశాలమైన, సమలంకృతమైన పందిరిలో జేగీయమానంగా ప్రారంభమైనాయి.

ఈ 24 నుంచి 30 వరకు ప్రతిరోజూ, అంతర్విశ్వవిద్యాలయ చర్చ—ఉర్దూ—, కవాలీ, విద్యా సదస్సు, ఉర్దూ ముషాయిరా తమిళ కవుల గోష్ఠి, అంతర కళాశాల చర్చ—ఇంగ్లీషు— సివీ సంగీతము, మహిళాసభ, నానా విధ వినోద కార్యక్రమము, అంతర కళాశాల చర్చ— తమిళము— సాంఘిక కార్యకర్తల మహాసభ, ఇంగ్లీషు, తమిళ నాటక ప్రదర్శనలు, హిందూస్థానీ గాత్ర కచ్చేరీ, హజరత్ అమీర్ ఖస్రాత్ ఖాన్, అంతర కళాశాల క్విజ్, ఉస్తాద్‌విలాయత్ ఖాన్ సితార్‌కచ్చేరీ, క్రీడలు, ఉర్దూనాటకము మొదలైన అంశాలతో కార్యక్రమం ఏర్పాటైంది.

వేదికమీద అధివసించినవారిలో మదరాసు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. ఏ. లక్ష్మణ స్వామి మొదలియార్, అణ్ణామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. సి. పి. రామస్వామి అయ్యర్, వృద్ధ రాజకీయ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి, మదరాసు ఆరోగ్యమంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం, భారతదేశంలోని బ్రిటిష్ ఉప హైకమిషనర్ శ్రీ డబ్ల్యు. జె. ఎం. పాటర్సన్, సంస్కృత కళాశాల వ్యవస్థాపకుడు శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్, మదరాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ హాజీకున్ అహమదికుట్టి, 'న్యూ కాలేజి' ప్రధానాచార్యులు వలానా ఎస్. పి. డబ్ల్యు. బఖారీ ఉన్నారు.

శ్రీ హాజీకారీ మహమ్మదాలీ సాహెబ్, కొరాన్ నుంచి కొన్ని సూక్తులను ప్రార్థన చేసిన అనంతరం, దక్షిణభారత ముస్లిం విద్యాసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్. ఏ. మజీద్ సాహెబ్, స్వర్గీయ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అస్తమయం పట్ల సంఘంయొక్క గాఢ సంతాపాన్ని ప్రకటించగా సభాసదులు ఒక నిముషంసేపు నిలబడి భక్త్యంజలి ఘటించారు.

నిన్న ధనుష్కోడి వద్ద సంభవించిన తుఫానులో కష్టనష్టాలకు గురి అయినవారి సహాయార్థం, ఉత్తరోత్తర వ్యవస్థీకరింపబడబోవున్న సహాయనిధికి సంఘం తరపున వెయ్యి రూపాయలు విరాళం ప్రకటించారు.

పిమ్మట ఈ సమావేశానికి హాజరైన ప్రముఖుల సందేశాలు పిరుపేరున ఉదహరించి స్వాగతం చెప్పారు. వివిధ సేవా కార్యకలాపాలలో చేదోడు వాదోడుగా ఉంటున్న శ్రీమతి ఉస్మాన్ అలీఖాన్‌ను చైతన్యశక్తిగా ఆయన శ్లాఘించారు.

రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు టి. టి. కృష్ణమాచారి, సి. సుబ్రహ్మణ్యం, ఆచార్య హుమయూన్ కబీర్, గుజరాత గవర్నరు శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్, కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, మదరాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తదితర మంత్రులు, శ్రీ భేజవాడ గోపాలరెడ్డి ప్రభృతులు పంపిన శుభసందేశాలను హాజీ మీర్ మహమ్మదాలీ చదివారు.

తరువాత, ముస్లిం విద్యాసంఘం గౌరవ కార్యదర్శి శ్రీ బి. అబ్దుల్‌కాదర్ సాహెబ్, నివేదిక సమర్పిస్తూ, 1902 లో యీ సంఘం వెలకొల్పబడిన పుటినుంచి నేటి వరకు దీని అభ్యున్నతికి కృషిచేసిన, చేస్తున్న అధ్యక్షుల, కార్యదర్శుల సేవలను వస్తుతించారు.

ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లేవారి స్కాలర్‌షిప్పుల క్రింద ఈ సంఘం ఏటా రు. 50 వేలు యిస్తున్నదని ఆయన తెలిపారు.

పిమ్మట ముఖ్య అతిథి డా. లక్ష్మణస్వామి మొదలియార్ ప్రారంభోపన్యాసం చేస్తూ, తమకో సదవకాశాన్ని యిచ్చినందుకు విద్యా సంఘంవారికి కృతజ్ఞత తెలిపారు. ఈ సంఘం 1951 జూలై 2 న ప్రారంభించిన న్యూకాలేజీని ప్రస్తావించి, ప్రధానాచార్యులైన శ్రీబఖారీ పేరుమీదుగా బఖారీ కాలేజిగారి వసంతోరంలోకి వచ్చినందుకు హర్షం ప్రకటించారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయము, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయము— ఈ మొదలైన విద్యాసంస్థల్లో మతాన్ని నూచించేవాటిని తొలగించటానికి యిటీవల జరుగుతున్న ప్రతిపాదనలను ఆయన ఖండించారు. ఈ విద్యాసంస్థల యాజమాన్యాలు ఏ మతానికి చెందినవైనప్పటికీ, కుల మత వివక్షతను పాటించకుండా అన్ని వర్గాలవారికి అవి ప్రవేశం యిస్తున్నాయనీ, విద్యాసంస్థల్లో ఈవిధమైన సమభావం ప్రధానంగాని, ఏకైక ముఖ్యంకాదనీ ఆయన అన్నారు. నగరంలో ఈ సంవత్సరం ప్రారంభింపబడిన క్రైస్తవ కాలేజీని ఆయన యీ సందర్భంలో ప్రస్తావించారు. ఎలాంటి కళాశాల అయినప్పటికీ యువజనుల శీలాన్ని సంపాదించి, దేశభక్తిని ఉద్దీపింపజేయటమే ప్రధాన లక్ష్యముగా నిర్దేశించుకొనవలసి ఉంటుందన్నారు. విద్యావిషయాల్లో రాజకీయవాదుల ప్రాబల్యాన్ని నిశితంగా విమర్శిస్తూ విద్యా విషయకమైన స్వాతంత్ర్యాన్ని విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠను కాపాడవలసి ఉన్నదని డా. మొదలియార్ హెచ్చరించారు.

కులపెద్దలు, కులస్థుల ఉన్నతికి తోడ్పడాలి రాజాజీ

పిమ్మట స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి డా. మొదలియార్ సూచనలతో ఏకీభవిస్తున్నానంటూ, అనుభవజ్ఞులైనవారు ఎప్పుడూ ఒకే నిర్ణయాలకు రావటం పరిపాటి అన్నారు. అనుభవశూన్యమైనప్పుడు ఏకీభావం గూడా వ్యర్థమవుతుందని ఆయన చెప్పారు.

భాషాసమస్యను గురించి ప్రస్తావించి ఈ విషయమై అడవి జంతువుల మాదిరి పోట్లాడుకుంటున్నారనీ, విద్యామంత్రి శ్రీ చాగ్లా వాటిని అదుపుచేసి బోనులో పెట్టటంలో కృతకృత్యులైనారనీ రాజాజీ చెప్పారు. "డా. మొదలియార్ చెప్పినట్లు, రాజకీయవాదులు, ఒక్క భాషా విషయంలోనే కాకుండా, అన్ని విషయాలలోను జోక్యం చేసుకుంటున్నారు. వ్యవసాయం దగ్గర నుంచి వంటగది వరకు వారు ప్రమేయం పెట్టుకోని విషయం లేదు. వారిలో ఎవరూ ఒక్క సెంటు భూమిని గూడా దున్ని ఉండరు.' అన్నారు.

పిమ్మట ధర్మసంస్థలను ఉదహరించి మెజారిటీ అనబడే వర్గంలో అనేక పెద్దనారి కులాలు ఉన్నాయనీ కమ్మ, రెడ్డి, నాయుడు మొదలైన లూ విధిమములైన కులాలలోని సంపన్నులైనవారు, విద్య తదితర రంగాల్లో తమ తమ కులస్థుల అభ్యున్నతికి ముందుకువచ్చి తోడ్పడే పక్షంలో ప్రభుత్వం పని సులభం అవుతుందనీ, అప్పుడు పన్నుల భారం గూడా తగ్గి ప్రజలు గూడా సుఖపడగలరనీ శ్రీ రాజగోపాలాచారి సూచించారు. అలాంటప్పుడు ప్రభుత్వాదియొక్క అనవసరమే ఉండదు కాబట్టి దానిని బర్తరఫ్ చేసివేయవచ్చు నన్నారు. అదేవిధంగా ముస్లిం లందరూ లూ సంఘానికి విరాళాలిచ్చి తమ సంఘీయుల ఉన్నతికి చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.

విద్యావిషయాల్లో ప్రయోగాలు: డా. సి. పి. ఖండన

తరువాత డా. సి. పి. రామస్వామి అయ్యరు ప్రసంగిస్తూ హిందూమత సామరస్యాన్ని గురించి ముచ్చటించారు. ఉత్తరాది కంటె దక్షిణాదిలో ఇది ఎక్కువగా గోచరిస్తుందనీ నాగూర్ మసీదుకు ఎక్కువగా వచ్చేది హిందువులనీ ఆయన తెలిపారు.

విద్యా విషయాల్లో నేడు తరచు జరుగుతున్న ప్రయోగాలను ఆయన నిశితంగా ఖండించారు. తగినంత శ్రద్ధ వహించకుండా ప్రవేశపెట్టబడుతున్న లూ కొత్త అంశాలవల్ల విద్యార్థులకు మేలు జరుగనన్నారు. విశ్వవిద్యాలయ సంఘం పనిచేస్తున్న తీరును గూడా ఆయన విమర్శించారు. విద్యారంగం, రాజకీయనాటుల 'ఆటబంతి' అయిందన్నారు.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పెరిగింటనే వాదాన్ని తాను అంగీకరించ నన్నారు. పైగా వెనుకటి కంటె ఈనాటి విద్యార్థిలో ఎక్కువ బుద్ధి వికాసం కనిపిస్తున్నదని గూడా ఆయన చెప్పారు.

అధ్యాపకులకు తగినంత వరుమానం లభించకపోవటంతోపాటు, సంఘంలో వారికి ప్రతిష్ఠలేదనీ, డా. సి. పి. తెలిపారు. వారిపరిస్థితిని మెరుగుపరచవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి చెప్పారు.

న్యూకాలేజి ప్రధానాచార్యులు వలానా బఖారీ సాహెబ్, శ్రీ అహ్మద్ మొహిదీన్ సాహెబ్‌లు ప్రసంగించిన అనంతరం, భారతదేశంలోని బ్రిటిష్ ఉప హైకమిషనర్ శ్రీ డబ్ల్యు. జె. ఎం. పాటర్సన్, స్వర్గీయ మదరాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ హాజీకున్ అహ్మదికుట్టి సాహెబ్, స్వర్గీయ డా. అబ్దుల్ హక్ చిత్రాన్ని, శ్రీ ఎం. ఎస్. ఏ. మజీద్, స్వర్గీయ హాజీ ఎం. నాజిర్‌హుస్సేన్ సాహెబ్ చిత్రాన్ని ఆవిష్కరించారు.

సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ హాజీ మహమ్మద్ ఉబైదుల్లా వందన సమర్పణ చేశారు.

మద్రాసు కళాక్షేత్రం వారి "రుక్మిణీ కల్యాణం"లో ఒక సన్నివేశం. రుక్మిణిగా కృష్ణవేణి అభినయించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం, డిశంబర్ 27

హైదరాబాద్ - ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తి 7-15 సంకీర్తనం 7-30 అమరవాణి 8-15 లలిత సంగీతం 8-30 మరాటీ శ్రోతలకు 9-00 వాతావరణ సూచన 9-30 కన్నడ శ్రోతలకు 10-00 ఎ. ఆర్. అథవాలే 11-00 ప్రసార సమాప్తి.

మ. 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 బాల వినోదం 3-00 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 4-00 ప్రసారసమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంతం 6-20 బి పలె 7-15 బి పలె 8-45 (ఉర్దూ) ప్రసంగం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 బి పలె 10-35 బి పలె 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప

(265.5 మీటర్లు)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ పలె 7-30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్ 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ పలె 8-15 సంగీతోత్సవం (మద్రాస్‌నుండి రిలే) 9-15 వాద్యగోష్ఠి: విలయ విద్వాంసులు 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 12-30 ఎ పలె 2-10 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయొలిన్ 2-20 ఎ పలె 4-00 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ పలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 8-55 ఎ పలె 9-15 అంగ్ల కార్యక్రమం 9-30 సంగీతోత్సవం 10-30 ఎ పలె 10-35 సంగీతోత్సవం 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తి రంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 సంగీత శిక్షణ 7-30 అమరవాణి 8-15 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే) 9-15 ప్రసార సమాప్తి.

మ. 12-30 బలిజేపల్లి రామకృష్ణ శాస్త్రి 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి రిలే) 1-40 హిం. వా. 2-00 వాతావరణసూచన ప్రసారసమాప్తి. 3-00 సంగీతోత్సవం 4-00 ప్రసారసమాప్తి.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 (హైదరాబాద్‌నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం 8-55 నేటి ముఖ్యాంశము 9-15 ఫోక్ 9-25 విరామసంగీతం 9-30 సంగీతోత్సవం 10-35 సంగీతోత్సవం 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళగానం 6-50 నేటి కార్యక్రమ వివరణ 6-55 ఆరుల్ వాక్కు 7-00 తిరుప్పావై, తిరువెంబావై 7-15 త. వా. 7-30 చిత్రగానం 8-00 మధుర గీతం 8-15 సంగీతోత్సవం కొన్నిముట్టాలు 9-15 ప్రసార సమాప్తి.

మ. 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 మెల్లిశై 2-25 నంజబూర్ కృష్ణమూర్తి 3-00 బి పలె 4-00 ప్రసార సమాప్తి.

సా. 5-30 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిది కురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు 7-15 త. వా. 7-30 బి పలె 8-30 అంగ్ల వా. 8-45 (ఢిల్లీనుండి రిలే) 8-55 విరామ సంగీతం 9-00 పాత శాల పొన్నమ్మాల్ 9-30 సంగీతోత్సవం 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3, 60.98 మీ)

ఉ. 6-40 అం. వా. 6-45 ఎ పలె 7-15 సంగీత మంజరి 7-30 క్లారినెట్, నిజయవిద్వాంసుడు 8-15 ఎ పలె. 9-15 ప్రసార సమాప్తి.

(211.3, 41.90 మీ)

మ. 10-45 ఆటవిడుపు 11-30 కళారంగం 12-00 హామోనీ 12-30 సూర్యకాంతి (తిరుచినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపామణి 3-00 సంగీతోత్సవం కొన్ని ముట్టాలు 4-00 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా. 6-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ పలె 6-20 తాదాపరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 సంగీతోత్సవం 7-15 సంగీతోత్సవం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 పోక్ ఆన్ మేటర్స్ఆఫ్‌కరంట్ యింట్రస్టు 9-30పాశ్చాత్యసంగీతం 10-35 ప్రసార సమాప్తి.

మద్రాసు వార్తలు

తమిళ సంస్కృతి పరిరక్షణ

ఇసై సంఘం కృషి ప్రశంస

మద్రాసు, డిశంబరు 25: ప్రాచీన తమిళ సంస్కృతి పరిరక్షణకు, తదభ్యున్నతికి తమిళ ఇసై సంఘం చేస్తున్న కృషిని మద్రాసు సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎస్. ఎస్. మన్నాడియార్ ప్రశంసించారు.

గత సాయంత్రం అన్నామలై మందిరములో 22 వ తమిళ ఇసై ప్రారంభోత్సవం చేస్తూ, కళ, సంస్కృతి—ఈ రెంటి విషయములో, ప్రాచీన, ఆధునికవర్గాల సంయోగీకరణ పంథాను పైసంఘం అనుసరిస్తున్నదని, ఇది అద్వితీయమని మంత్రి ప్రశంసించారు.

శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షోపన్యాసమిస్తూ, సంగీతం విషయంలో తమిళనాడు తమిళ 'బాణి' వైయ్యక్తికతను వెలకొల్పుకున్నదన్నారు. ఆధునిక సంగీత విపరణలో ఏర్పడివున్న అస్వస్థస్థితిని తొలగించేందుకు మన సంగీత వివరణలలో క్రమశిక్షణ అవసరమన్నారు. మన సంగీత రచనలలో స్వర మాధుర్యము, తాళ లయలకు భంగమువాటిల్లకుండా వీరు చూడాలి. సంగీతము నేర్చుకున్న, నేర్చుకునే యువకులు సంప్రదాయసిద్ధమైన సంగీతపద్ధతిని అనుసరించాలని శ్రీ పిళ్లై సలహా యిచ్చారు.

అంతకుముందు తమిళ ఇసై సంఘాధ్యక్షుడు శ్రీ టి. ఎం. నారాయణస్వామి స్వాగతంచెప్పారు. అధ్యక్షోపన్యాసానంతరం పైసంఘంవారు "ఇసై పేరరిగ్నార్" బిరుదును శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రికు ప్రసాదించారు. బిరుదప్రదాన పత్రమును మంత్రి శ్రీ మన్నాడియార్ శ్రీ పిళ్లైకు అందజేశారు.

సంగీత పోటీలలో గెలుపొందినవారికి శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ టి. ఎస్. కె. కేశవన్ వందన సమర్పణ చేశారు. అనంతరము శ్రీ ఎం. ఎం. దండపాణిదేశికర్ సంగీతకచేరీ జరిగింది. శ్రీ పి. ఎస్. వీరుస్వామిపిళ్లై నాగస్వరము వాయించారు.

మ్యూజిక్ అకాడమీ సంగీత సభలు

మద్రాసు, డిశెంబరు 25: మ్యూజిక్ అకాడమీ సంగీత మహాసభల వందర్భమున డిసెంబరు 26వ తేదీ శనివారము మధ్యాహ్నం 2-30 లకు సీతాలక్ష్మి వెంకటేశం, 3-30 లకు యస్. పి. సత్యనారాయణ సా. 5-30 లకు యం. యల్. వసంతకుమారి రాత్రి 9 గంటలకు మధురై కృష్ణన్‌ల గాత్ర సంగీత కచేరీ జరుగుతుంది.

27 వ తేది ఆదివారం మధ్యాహ్నం 2-30 లకు వెంకట్రామన్ వీణకచేరీ 3-30 లకు యన్. యల్. గానసరస్వతి సా 5-30 లకు శ్రీమతి యం. యస్. సుబ్బులక్ష్మి గాత్రకచేరీ, రాత్రి 9 గంటలకు ఎంబార్ విజయరాఘవాచారియర్ హరికథ జరుగుతాయి.

వెల్నాడు మహాసభ కోసం సంగీత కచేరీ

మద్రాస్, డిసెంబరు 25: వెల్నాడు మహాసభ సహాయార్థం గత ఆదివారము గోఖలే హాలులో శ్రీ బాల మురళీకృష్ణ సంగీతకచేరీ జరిగింది. శ్రీ వి. యల్. వేదగిరి పక్కవాద్యం కోయంబత్తూరు రామస్వామి (మృదంగము) శ్రీ యం. యస్. కందస్వామి (కంజిరా) వాయించారు. సభకు శ్రీ సచాగ్నుల నార్యనారాయణశాస్త్రి (అధ్యక్షతవహించి ఉచితముగా కచ్చేరీచేసిన గాయకునికి 'సంగీతసుధాకర' అనే బిరుదు, కాశ్మీరుశాలువ, వెండి పళ్లెము ఇచ్చి సత్కరించారు. శ్రీ వేదగిరికి వెండికప్పు, పాసర్ బహూకరించారు.

ఎగుమతి అయ్యే వస్తువులు

85%కు నాణ్యతా కంట్రోలు వర్తింపు

మద్రాసు, డిశెంబరు: వచ్చే నెలల్లో ఎగుమతిఅయ్యే రు 700 కోట్ల నిలువగల వస్తువులలో 85% నాణ్యతా నిర్ణయ పథకముక్రిందకు రాగలవని కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయిషా చెప్పారు. శ్రీషా నేడు ఇక్కడ బోర్డు అఫ్ ట్రేడు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

దరిమిలా పత్రికా ప్రతినిధులకు మండలి నిర్ణయాలను వివరిస్తూ రానున్న నెలల్లో భారీగా ఆహారం దిగుమతుల ఫలితముగా ఎగుమతి కార్యక్రమం తడ్బడ్డలు అవుతుందనే భావములో కేంద్రమంత్రి ఏకీభవించలేదు.

ప్రపంచ మార్కెటులలో గిరాకీవున్న వస్తువులను వుత్పత్తిచేయాలనీ, మొత్తము 40 వేలనుండి మరి 50 వేలకోట్ల రూపాయల ప్రపంచ వ్యాపారంలో భారతదేశం వాటా సంవత్సరానికి రు 900 కోట్లు మాత్రమే వుంటున్నట్లు శ్రీషా తెలియజేశారు, వర్తమాన దేశాలలో ఎగుమతులు అభివృద్ధి గావాలంటే పారిశ్రామికవేత్తల సమిష్టి కృషి అవసరమనీ భారత ఎగుమతి వ్యాపారస్థులు ఎగుమతి వ్యాపారాభివృద్ధి నుండిఇంత సహకారంతో ఆసియా దేశాలలో రెండు, మూడు వ్యాపార సంస్థలను ఏర్పాటుచేస్తే బాగుంటుందని అనుకుంటున్నట్లు శ్రీ మనూభాయిషా చెప్పారు.

పొగాకు వస్తువుల ఎగుమతి ఆదాకాశాలు గూర్చి, నిక్రయంపన్నుపై సరియాసంఘం ఎగుమతి పరపతిపై చర్చావీనసంఘంల సూచనలు అనుబంధాలు పరిశీలించే నిమిత్తము పరిశ్రమలు, సరఫరాల మంత్రిత్వ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథన్ అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు.

ఎగుమతులు విషయంలో మద్రాస్‌గూర్చి శ్రద్ధ చూపుతున్నందుకు గాను మండలిని ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అభినందించారు. వరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌గూడా సమావేశానికి వచ్చారు.

భారతదేశమునుండి ఎగుమతులు ఈ సంవత్సరం సెప్టెంబరులో అత్యున్నతస్థాయి నందుకున్నాయి. రు 75.7 కోట్ల విలువగల ఎగుమతులు జరిగాయి. 1964 ఏప్రిల్‌నుండి సెప్టెంబరువరకు అరువెనకోటి రు 414కోట్ల రూపాయలు విలువగల వస్తువులు ఎగుమతి అయ్యాయి. నిరుడు ఇదే సమయంలోకంటె 38 కోట్లు లేదా 10% అధికము. అధికము అయిన వ్యాపారము తూర్పు దేశాలతో రు 17 కోట్లువరకు వుంది. ఇంగ్లండుతో రు 5 కోట్లు, ఆసియా ఓషియానాదేశాలతో రు 6 కోట్లు అమెరికాతో రు 5 కోట్లు, జపాన్ రు 4 కోట్లు వ్యాపారము అధికము జరిగింది. యురోప్ ప్రాంతముతోకూడా వ్యాపారం రు 6 కోట్లు వృద్ధి అయింది.

క్రీడారంగం

వోరాపై నాగరాజ్ గెలుపు: టేబుల్ టెన్నిస్ ఫలితాలు

జలంధర్, డిసెంబర్ 24: నేడిక్కడ 26 వ జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నాల్గవ రౌండ్ సింగిల్స్‌లో నిరుటి ఛాంపియన్ జె. సి. వోరాను (మహారాష్ట్రీ) రైల్వేస్ ప్రతినిధి కె. నాగరాజ్ 21-14, 19-21, 16-21, 25-23, 21-15 పాయింట్లతో ఓడించారు.

నేడు పరికొన్ని ఆశ్చర్యకర సంఘటనలు జరిగినవి.

ఐదవ సీడెడ్ ఆటగాడు ఎస్. భరతన్‌ను (మద్రాసు) ఏ. రంగూన్‌వాలా (రైల్వేస్) సరాసరి గేములలోను, ఆరవ సీడెడ్ ఆటగాడు పి. పి. హైడాంకర్‌ను (రైల్వేస్) ఆర్. ఆర్. కామత్ ఐదు గేములలోను ఓడించారు.

ఇంకొక నాల్గవరౌండ్ మ్యాచీలో జి. రంగనాయకులు పి. పి. పంచూవాలాపై 21-12, 21-9, 21-11 పాయింట్లతో గెలుపొందారు.

జి. ఆర్. దివన్, ఏ.కే. ష్యామీని 21-12, 21-9, 21-10 పాయింట్లతో ఓడించారు.

విశాఖ క్రికెట్ పోటీలు

విశాఖపట్నం, డిశం 24: ఉస్మానియాతో పోటీడేసున్న ఆంధ్ర అగ్రికల్చర్ యూనివర్శిటీ క్రికెట్‌జట్టు స్థితి నేడు (ఆట రెండవరోజు) మరీ శోచనీయంగా వున్నది.

ఉస్మానియా మొదటి ఇన్నింగ్స్‌ను 442 పరుగులకు పూర్తిచేసింది. వారి కెప్టెన్ షహీద్‌యార్‌ఖాన్ 132 పరుగులు, ముష్టాక్ అహమ్మద్ 94 పరుగులు, మహేంద్రకుమార్ 61 పరుగులు గావించారు.

అగ్రికల్చరల్ యూనివర్శిటీ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 71 పరుగులకే ఆల్ ఔట్ అయినది. 'ఫాలోఆన్'ను ఉస్మానియా కొనసాగించి మూడవికెట్లకు 111 పరుగులు గానించి 'డిక్లేర్' చేసింది. పిమ్మట అగ్రికల్చరల్ యునివర్శిటీ రెండవ ఇన్నింగ్స్ జరిపి, నేటి సాయంకాలం ఆట ఆపుచేసినరికి ఎనిమిది వికెట్లకు ఎనిమిదంటే ఎనిమిది పరుగులు చేసింది. రేపటితో పోటీ ఆఖరు.

దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంటు సందర్భంగా జరిగిన ఇంకొక మ్యాచీలో శ్రీ వెంకటేశ్వరను ఆంధ్ర ఓడించే స్థితిలో వున్నది. రెండవ రోజు ఆట స్కోరు యిలా వుంది.

ఆంధ్ర: 228, రెండు వికెట్లకు 12. శ్రీ వెంకటేశ్వర: 80, 175.

విజయవాడ క్రికెట్

విజయవాడ, డిసెంబర్ 24: తొమ్మిదవ వెల్‌కం క్రికెట్ టోర్నమెంటు విజయవాడలో జనవరి 10 వ తేదీన ప్రారంభమౌతుంది. ఇందులో పాల్గొనేవారు టోర్నమెంటు సంఘ కార్యదర్శికి తెలుపవలసినదని ఈ సంఘం నేడొక ప్రకటనలో తెలియజేసింది.

ఆంధ్ర బాస్కెట్ బాల్

గుంటూరు, డిసెం 24: డిసెంబర్ 30వ తేదీనుంచి జనవరి 4 వ తేదీవరకు కటక్‌లో జరిగే 15 వ జాతీయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనగల ఆంధ్రప్రదేశ్ జట్టుకు పూర్వాంధ్ర, రాష్ట్రీ ప్రాంతం నుంచి క్రింది ఆటగాళ్లు ఎన్నుకోబడ్డారు:

సీనియర్లు: టి. ఈశ్వరప్రసాద్ (వైస్ కెప్టెన్), పి. శ్రీనివాసమూర్తి, డి. వెంకటేశ్వర్లు, హెచ్. సామయ్య. ఆర్. శ్యామసుందర్.

బాలురు: వి. చంద్రశేఖరరావు (కెప్టెన్), కె. కృష్ణమూర్తి. జి. సత్యనారాయణ, కె. కమలాకరరావు, ఎస్. రామకృష్ణ, జి. వెంకటరావు, వి. నాగభూషణరావు.

బాలురజట్టు శిక్షకుడు — ఎస్. రామబ్రహ్మం.

టీమ్ మేనేజర్: జి. రాధాకృష్ణమూర్తి.

సంగ్రహ వార్తలు

ఈ వారాంతంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ బొంబాయి వచ్చినప్పుడు ప్రపంచం బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను ఈమధ్య గెలుచుకొన్న భారతీయుడు విల్సన్ జోన్స్‌ను స్వయంగా అభినందించ దలచినట్లు బొంబాయి వార్త.

సొంగూర్‌లో డిసెంబర్ 24 వ తేదీన జరిగిన ఎగ్జిబిషన్ హాకీ మ్యాచీలో భారత జట్టు ఫ్రెంచిటీమును 4-1 గోలులతో ఓడించింది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిశంబర్ 25: "కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు,

1. తెల్ల జొన్నలు	95/100
2. చిన్న జొన్నలు	65/75
3. పచ్చ జొన్నలు	55/65
4. ఉలవలు	148/168
5. కందులు	125/130 50
6. ఎర్రకందులు: (విన్నవి)	110/114
7. పెసలు	100/105
8. మినుములు	78/83
9. శనగలు	
10. శనగలు	130/145
11. తలవలు	63/66
12. తెల్లనువ్వులు	58/78
13. పెర్కి	170/265
14. చింతపండు	75/115
15. ఉల్లిగడ్డ	28/36
16. గోధుమలు	160/165
17. ఎర్రగోధుమలు	118/120
18. మక్క గోధుమలు	
19. కుసుమలు	68/92
20. నువ్వులు	165/195
21. ఇరాతి పటుకు విన్నది	100/108
22. ఇరాతి పచ్చ పెద్దది